సీత

ఎన్ని వచ్చాయో
ఎన్ని పోనాయో
ఎన్నెని నెక్కపెట్టేది ?
తలుసుకుంటే గుండె
బావురంటాది.
ఎందుకో పాడాశ
పట్టి పీడిస్తాది
పై ఏడు పండగ
పండగనిపిస్తదని
ఏ యేటి కాయేడె,
ఎందుకో పాడాశ
పట్టి పీడిస్తాది
సంకురాతిరి నాడు
అతుకుల్ల బతుకులో
ఎన్నెలొస్తాదనీ
ఏయేటి కాయేడె
మురిసిపోనాను

సింహాద్రి

ఏటోలె బంగారి సిలకా
పండగపూట నీ అలకా ?
పిలిసినా పలకవూ సిలకా
నా దోసమేటోలె సిలకా ?
సుక్కల్లో అందమా
నీ ముందు దిగదుడుపు
అంతోటి అందాన్ని
ముసుగులో దాసేత్తె
ఓపలేనే ముద్దు సిలకా
నా దోసమేటోలె సిలకా ?
నా కెరుక సెప్పవే సిలకా

సీత

పోవయ్యా, మావయ్యా
దొంగ మావయ్యా !
ఏమెరగనట్టుగ
దోసమేటంటనీ
సన్నడగుతావేల ?
ఎర్ర రాల్లా జోడు
సేయొత్తనంటివీ
నన్ను మురిసిస్తివి
ముక్కుపుడకా మాట
మొదలె మరిసితివీ,
నీ మాటలే పట్టి
సీటి మూటల్లా.

గేయరూపకం

రతనాల సిలక!

కవులూరి

అని ఆమె కోపంగా వెళ్ళి
పోబోతూండగా

సింహాద్రి

కాదోలె, కాదోలె
నా ముద్దు సిలక
యివరంగ సెపుతాను
యిని పోవె నామాట
నూసిసావూ కదా
నాపాటు నువ్వు ?
రెక్క లిరిగేటట్టు
గొడ్డుశాకిరి సేసి
ఒంటిలో నెత్తురూ
సుక్కయిన లేకుండ
దారవొత్తిమింగంద !
బూమాత సల్లంగ
నూత్తదనుకున్నానె
కొండంత ఆశతో
అప్పసేసీ నేను
ఎరువులేత్తిమిగంద !
ఇరగపండాలనీ
కోటి దేవుల్లకూ
సేయెత్తి మొక్కానె
పంటమాలచ్చిమికి
కోపమొచ్చీనాదె
దిక్కులేనోన్నిగా
సేసిపోనాదె
అన్నాయమైపోయె
నా బక్క బతుకు
సేతికొచ్చింజేటా
నీవు నూత్తివికదవె,
నే నేమి సేయనే
నా సిన్ని సిలకా !

సీత

పోవయ్యా మావయ్యా
దొంగ మావయ్యా!
సెప్పొచ్చినావులే
దొంగమాటల్లు.
ఎర్రిదాన్నీ సేసి
ఏటేటా సెపుతావు,
నను నమ్మమంటావు
ఎనక సెప్పినవన్నీ
నిజమనీ నమ్మాను,
సూసీ సూసీ కల్లు
కాయలే కాశాయి.

సింహాద్రి

కాదోలె, కాదోలె
దొంగమాటలు కావు,
నమ్మవే నామాట
నా ముద్దు సిలక
బతిమాలుకున్నానె
కాల్లుచ్చుకున్నానె
కామందు గుండెలో
కనికరం కరవాయె
నే నేమి సేయనే
నా సిన్ని సిలక !

సీత

సాలు, సాలు, కట్టిపెట్టు
ఇంకెట్ట నమ్మనోయ్ ?
సాలు, సాలు, ఎల్లవోయ్
దొంగమాటలు మావయ్య
రోసంలేని బతుకుకూ
మీాసమెందుకోయ్ మావ !

సింహాద్రి

ఏమిటంటివే నువ్వు !
ఏమిటంటివే !
ఇంకోసా రినిపిచ్చు
ఏమిటన్నావో.

సీత

యేసాలకేమిలేవోయ్
దొంగమావయ్య
సాలు, సాలు ఎల్ల కోయ్
రోసంలేని మావయ్య



(ఆ మాటలకు విపరీతంగా బాధ పడి)

సింహాద్రి

ఆ మాట అనకుండ
బాకుతీసీ నువ్వు
నా గుండె సీరేత్తె
ఎంతో బాగుండేది

(సీత మాట్లాడదు క్షణం తర్వాత సింహాద్రి మరల)

అట్టసూత్తవేలనే,
యోచనెందుకులేవె
పట్టుకురావే బాకు
విరికిగుండోడిసీ
పొడిసిపారేయవే

ఆ మాటలకు సీత తెల్ల బోయి, తేరుకుని, అలా అన్నందుకు బాధ పడుతూ-

సీత

ఎంతమాటన్నావు మావా!
అంతమాటనకోయిమావా.
నువులేని నా బతుకు
వల్లకాడేను,
నామాటఇదినిజము నమ్ము
మనసులేకా కాదు మావా
నువులేని నా బతుకు
వల్లకాడేను
'తేట తెల్లంగాను
సేయించనని సెపితె
ఒక్కమాటతో
పోద మావా
తేపతేపా
దొంగమాలేనా ?'
అన్నకోపంతో అన్నానుమావా
నా పాడు నోరూ పడిపోను
తిప్పు గమియించుమో
నా దొడ్డ మామ

సింహాద్రి

నిన్ననే పనిలేదు
తప్పంత నాదోలె
నా సిన్ని సిలకా
తలుసుకుంటే
కడుపు రగిలి పోతాది
రాతిగుండె బాబు

(మిగతా 6 వ పేజీలో)

(కల్పిక)

నాగోడవ

జి హనుమంతరావు

డి యల్ నారాయణరావూ -

క్రితం వారం నీకు ఉత్తరం వ్రాశాను కానీ జవాబు రాలేదు బహుశా స్టడీస్‌లో మునిగి వున్నావను కుంటాను

గతంలో చాలా చాలా జాబులు వ్రాసుకున్నాను ముఖాముఖీ అనేకసార్లు కలుసుకుని ఊరిబయట చెరువు గట్టు పచ్చికపై, వెన్నెల రాత్రుల్లో ప్రొద్దుపోయేంతవరకు మాట్లాడుకున్నాము

నీకు గుర్తువుందోలేదో-ఒకరోజున ప్రొద్దుపోయినవెనుక ఇంటికివెళితే మీ నాన్నగారు కాబోలు.— "ఇంత అర్ధరాత్రివరకు ఎక్కడవున్నావు ? ఓహో నీ స్నేహితుడు వచ్చాడు కాబోలు ' ఐనా,ఇంతసేపు ఏవిషయాలుమాట్లాడుకుంటారు ?" అని ప్రశ్నిస్తే- భవిష్యత్తే జవాబు చెబుతుందన్న భావంతో తృప్తిగా, ఆశగా, నవ్వానని నీవు నాతో చెప్పలేదా ?

సాయం స్కూలు వదలిన/కెంటానే కలిసికొని, చెరువుగట్టు పచ్చికలో బైఠాయించి, నేనొక డాక్టరునని, నీవొక ఇంజనీరువనీ తీయగా ఎన్నిసార్లు చెప్పుకోలేదు ? ఎన్నిసార్లు జీవితాన్ని గూర్చి అమాయకంగా ఆలోచించి ఆనందించలేదు ?

మన జీవితలక్ష్యాలను ఇవీ అని గుర్తించి వాటినే పవిత్రంగా ప్రేమించి ప్రయత్నించిసాధించాలనీకుర్రతనంలో మనంచేసుకున్న నిశ్చయాలకు సాక్ష్యం - ఆ ఎదిగే పచ్చనిచెట్లూ - ఆ చెరువూ తప్పఇంకేంకావాలి? కానీ, కాలచక్రంచూస్తూచూస్తూవుండంగానే! విభ్రాంతికొల్పే సర్కస్ చక్రంలా తిరిగిపోయింది

ఆరోగ్యకారణాలతో పరీక్షకు పోలేక వెనుకబడిపోయిన నేను - ఇప్పటికీ నీకు ఫస్టుక్లాసురావాలనీ - నీవైనా పైకిరావాలనీ- నీ లక్ష్యాన్ని - ఇంజనీరుగా నిన్ను చూడాలనీ అనుకుంటూనే వున్నాను

కానీ అదంతా ఉత్తి విష్‌గా మాత్రమే - ఒక్క ఆశగా మాత్రమే- మొన్నటి నీ పరీక్షా ఫలితాలవల్ల నిలచిపోయింది

ఏకంగా-ఏకాగ్రతతో ఆలోచించిన లక్ష్యాలకు ప్రతిబంధకాలు పరాజయాలు-ఆ తరువాత పరాభవాలు -

ఇవీ నా అనుభవాలు-నీకూ అలాగే అవుతుందేమోనన్న అనుమానం నాలో ఆందోళనకు కారణమౌతోంది

* * *

"ఇదేమిటి? ఇదా ఫలితం?"అంటూ విభ్రాంతిగా శూన్యంలోకి చూస్తున్న నన్నుచూచి, నాలుగేండ్లనుండి నన్ను వరించాలనీ - ఆదేపనిగ కలవరిస్తున్న నిరాశ ఫక్కుమని, వెక్కిరింతగా, కవ్వించి నవ్వి -

"పిచ్చివాడా ! వెర్రివానిలా అలా దిక్కులు చూస్తావు దేనికోసం ?"

"నా యాంబిషన్ - నా లక్ష్యం అదిగో - దానికోసం"

"పాపం ! ఎందుకు వృధాశ్రమ ? అందుకోలేవునీవు చాలామంది ఇలాగే రొప్పుకుంటూ, రోజుకుంటూ పోయి పోయి-తప్పయిపోయిందనీ, బుద్ధి గడ్డితిన్నదనీ తిరిగివచ్చి చెంపలువాయించుకుని నా పంచనే పడ్డారు చూడు"

అలాగే శూన్యంలోకిచూస్తూ మౌనముద్ర ధరించిన నన్నుచూచి-పీడికిలి బిగించిన నా కుడిచేతిని విడిపించాలని నప్రయత్నాసవరిస్తూ,సన్నగా అందికదా, "చాలాకుర్రతనం అనుకోడమేకాని, అనుభవంలేదు."

నాకు ఆలోచన కల్లుతోంది

ఏమిటీచిత్రం! నిరాశ అందర్నీచూచి నవ్వుతోంది ఇప్పుడు కుర్రవాళ్ళంటే మక్కువగా, ఎక్కువగా నవ్వుతోంది

ఏమిటో, మరీచిత్రం' ఆ కుర్రవాళ్లు కూడా, నిరాశనవ్వితే - బలహీనంగా ప్రతినవ్వునవ్వి, నడవడం మానేసి, దాని చెంతనే కూలబడి విశ్రాంతిని కాంక్షిస్తున్నారు

"అయినా గతంలో నీ గతి ఏమిటో? ఆలోచించుకో-" అంది నిరాశ సన్నగా చిన్నగానవ్వి

ఆలోచనలో పడ్డాను నేను-

నీకు తెలియందేముంది నారాయణరావు' ఆనారోగ్యంతో కాలేజీనుండి వచ్చి ఒంట్లో కులాసా చిక్కంగానే, తిరిగి బాగాచదివి పరీక్షవ్రాసి అనుకొన్న లక్ష్యాన్ని చేరదామనుకున్నాను, కాని, ? "ఏమిచేస్తున్నావ్ ? ఏమైనా ఉద్యోగమా ?" అని మిత్రులనుండి జవాబులు !

వానికి జవాబు ఏమని వ్రాయాలి ? ఏంచేస్తున్నానని వ్రాయాలి ? ఇంటర్ కూడా పూర్తిగాప్యాసుకాని నాకుఎవరిస్తారు ఉద్యోగం ఎవరిలోకంలో నన్ను సాదరంగాఆదరించి, నాలక్ష్యానికి మార్గం సుగమంచేసి, విశ్వాసంతో విశ్రాంతిగా సేదదీర్చుకునే స్థితిని ఎన్నడు నాకు ఎవరు కల్పిస్తారు?

నేను తీయగా ఊహించుకుని ప్రేమించిన లక్ష్యం, దూరంగా చెదరిపోయి చెరిగి పోతుంటే సహించలేక మౌనంగా ఎన్నోసార్లు ఆ చెరువు గట్టుపై కూర్చుండి మదనపడి ఎక్కి ఎక్కి ఏడ్చాను

"ఎవరు కారకులు" అని ఆలోచించాను

"పోనీ ప్రస్తుతం ఏదీ మార్గం?" అని కూడా చుట్టూ వెదికాను

ఫిజిక్సు - బయోలజీ పాఠాల్లో ఎక్కడైనా ఇలాంటి స్థితిగతుల్లో మార్గం వ్రాశారేమో అని మనసం చేసుకున్నాను

క్లిష్టదశలో కార్యనిర్ణయస్తోమతను-సాహసాన్ని - ధైర్యాన్ని ప్రసాదించగలిగే స్నేహితులు, గురువులు, సోదరులు మధ్యతరగతి మేధావులకు లభ్యంకారు

ఎందుకీ చదువు ?

"బ్రతుకు వృధా - చదువు వృధా వృధా - వృధా -"

"ఇదంతా నాకర్మ" అని పరామర్శించాను

"బ్రాను" అని ధ్వనించింది నిరాశ.

నా అనుమానాల్ని నివృత్తి చేసేది ఒక్క నిరాశమాత్రమే కనుపిస్తుంది దానికిమాత్రమే నేనంటే సానుభూతి వున్నట్లు తోస్తుంది

"ఏంచెయ్యాలి, నేను ?"

ప్రచండమైన ఆ వడగాడ్పులలో తిరిగి తిరిగి అలసిపోయాను. ప్రొద్దు క్రుంకింది విసా వేడి గాడ్పు తగ్గలా. ఆకలి తన రెక్కలిప్పి, గొంతువిప్పి గోడుపెట్టింది

జేబులో చేడ వుంది ఆ పూరిపాక ముందుఆగాను 'శాఖీక్లిబ్' అనివ్రాసిన బల్లముందు చూస్తూ నిలబడ్డాను

నా జేబులోని చేడ గొంతు విప్పినట్టయింది దానికి ఆకలో-లేక నా కిడుపులో ఆకలో నిశ్చయించుకోలేక తికమకపడుతూ లోపలికి వెళ్ళాను.

"రెండు ఇడ్లీ"

మొన్నటి ఆదివారం పంచికలో నున్న వారఫలాలు గుడ్డిదీపం ముందు శ్రద్ధగా పెద్దగా చదువుతున్న పెద్ద మనిషి వెంటనే ఆపి, "రెండు ఇడ్లీ" అన్న శబ్దం కల్గించిన వస్తువేమిటా అని తల పైకెత్తి పరికించి, మనిషేనన్న భావం తట్టినవెనుక మామూలుగా మళ్లీ వారఫలాల్లో పడిపోయాడు

"వారఫలాలు నీవు కూడా చూచుకోకూడదూ ?" అంది నిరాశ

"ఛా, ఛా" వారఫలాలా ? చెత్త తుక్కు -

"ఏం ? నీ ఉద్యోగం విషయం

(మిగతా 6-వ పేజీలో)





రతనాల సిలక

(రవ పేజీ తరువాయి)

రంకెలే యేశాడు
కావరంతో కామందు
మాటలే, మిగిలాడు
రోసమొచ్చీనాడె
కడుపు మండీనాడె
ఆవేశ పడినాన
ఇంతలోనే
ఇంతలోనే
గాపక మొచ్చింది —
మారుమనుము కాదనీ,
మాట ఇచ్చినాననీ
గాపక మొచ్చినాది
మనసుకు ముకుతాడేసి
కామన్సాన్ని దిగమింగీ
కామందు ఇంటిముందు
వంటనంత పారబోసి
చచ్చు దిద్దమ్మలాగ
ఉట్టి సేతులతోన
ఇంటికి తిరిగొచ్చినాను

సీత

మరిసిపో మావయ్య
జరిగిపోయిందంత
మన శాకిరీ అంత
మట్టిపాలైనాది
కామందు, కేమిపాడె
కూకుంటె వత్తాడ
రెక్కలాడకపోతె
డొక్కాడదుగ మనకు,

సింహాద్రి

ఎట్ట ఘురసి పోగలన
గతుకు బతుకు మంటనూ
బక్కోల్ల బతుకంత
గతుకు రాదారైతె
ఎట్ట మరిసిపోగలన!
లావోల్ల నడవలో
మన సీకి బతుకలే
సితికిపాయి పోనాయి

సీత

బావురంటూ బతికె
ఈ బతుకు ఎన్నాల్లు?
ఎందుకొచ్చిన బతుకు
ఈసురో మంటాను!
సంకురాతిరి అయినా
ఎన్నెలే లేదాయె?

సింహాద్రి

అట్టనుకోకులే,
అహ,
అట్టనమాకులే
మనబోటి బక్కోల్లు
కళ్లు తెరుశారులే
పేదోల్ల ఆకలీ
రేపటి మంటల్లో
కలవోల్ల పెత్తనం
కూలిపోయేరోజు
దగ్గిరే పడ్డాది
కలవోల్ల సూరూడు
వాలిపోతున్నాడు.
మంచి రోజులు ముదు
మనయేనులేవే
బెంగపడమాకులే
నా ముద్దు సిలక

సీత

బోవయ్య, మావయ్య
మానావు కాదయ్య
ఇకనైనా కాని
నీ దొంగమాటల్లు!
ఏదేదో సెపుతావు
నన్ను నమ్మిత్తావు,
ఆ పండగంటావు
ఈ పండగంటావు,
నత్తన్నాయంటావు
మంచిరోజులు | ముందు
నన్ను మురిపిస్తావు!
నన్ను బులిపిస్తావు
కొసరొక్క సీరయినా
పట్టుకూరావూ.

సింహాద్రి

కాదోలె, కాదోలె
నా ముద్దు సిలక

నాగొడవ

(మిగతా రవ పేజీ తరువాయి)

తెలిపే విషయం చెత్తా, తుక్కా, అయితే ఇంక అంతటి కుర్రతనం ఇంకేముంది"

"అన్నీ జరుగుతాయా? నన్ను గూర్చే రాశారా అదంతా"

"అది ఒక శాస్త్రమే-శాస్త్రాన్ని తృణీకరించడం సేలవిడచి సాము చేయడం

అబ్బా! ఏమిటీ ఈ ఆలోచన? మార్చుకావాలి మార్చుకావాలి ఉక్కిపోతతో బాధపడేలావుపాటిమనిషిపలే విశ్రాంతి కావాలి నాకు చక్కని మాటలతో సేదతీర్చేస్నేహితుని సమావేశం కావాలి నాకు-

"చదువుతావా అబ్బాయ్" ఆ పెద్ద మనిషి అలసినట్టున్నాడు

పల్చగా నవ్వాను- చేతికందించాడు పేజీలు తిరగ వేశాను ఇడ్లీవచ్చాయి, ఇడ్లీతిన్నాను

"అసలు వారఫలాలు చూడు ఎలా వుంటాయో చూడు-చదువు" వారఫలాలు చదివాను

ఈవారంలో ఉద్యోగం ఖాయం కాగలనూచన నిజంగానే వుంది

ఎంత దిగజారుడు! ఏమిటీ! యువ కుణ్ణి, వృద్ధుణ్ణిగా మారానా?"

నిరాశ గలగలా నవ్వింది నాకు కిర్రెక్కిసింది

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసుకు పోయాను

"నాదరఖాస్తును గూర్చి సార్" అన్నాను ఇంగ్లీషులో

"ఏం చదువుకున్నావు?"

"ఇంటర్ చదివానండి"

"కానీ ప్యాసు కాలేదుగా"

"కాలేదండి—" ఈమాటచెప్పటం అలవాటయిపోయింది

తరువాత నా ఆర్థికస్థితిగతులు వీకరువు పెట్టాను ఆయన సానుభూతిగా లేపు రమ్మన్నారు వారఫలాలు గుర్తుకు తెచ్చుకున్నాను నాగుండెల్లో విశ్వాసం అసందర్భంగా అడుగు వేసింది

నిరాశ "నేను చెప్పలేదా," అంది ఆ ధ్వనిలో విజయగర్వముంది

మరుసటిదినం, ఆ పై మరుసటిదినం తిరిగాను ఆ ఆఫీసుచుట్టూ - ఇంజనీరు పిలిచారు "మొన్న ఏర్పడిన ఖాళీలో బి ఎ చదివిన అభ్యర్థిని ఎన్నుకున్నాను"

చావుకబురు చల్లగా చెప్పినట్టే యింది

ఈ సంఘం - వేయి గొంతు కలిసి నన్ను గేలిచేసింది

బయట కొచ్చాను ఆఫీసుబాయ్ న్యూసుపేపరు అందుకొని వారఫలాల్ల కోసం వెతుకుతున్నాడు నా వారం గడచిందనీ, క్రొత్తవారం ప్రవేశించిందనీ గుర్తుకు తెచ్చుకున్నాను

బలహీనతలోకూడా పొగ్యాగ ఉందని ఒక విచిత్రానుభూతి కల్గింది నాకు

అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేనప్పుడూ-కనీసంఆ అన్వేషణలోనైనా లేనప్పుడూ సహజంగా కలిగే నిరాశ, అనుమానం, అవమానం - అన్నీ అనుభవించాను

కానీ ఇదంతా ఎందుకు వ్రాస్తున్నాను?

మొన్నీ మధ్యనే నే నొక నిర్ణయానికి వచ్చా ఎలాగయినా పరీక్షకు పోదామని

పరీక్షలకు పోతాను మంచి మార్కులతో ప్యాసవుతాను. లక్ష్యాన్ని అందుకుంటాను

నీవు నమ్ము నారాయణరావు!

ఇంతకాలం వైరాగ్యపు వడిలో పడిపోయానని నన్ను అనుమానంగా చూడకు నాకు ధైర్యం కలిగింది నీవు నన్ను తప్పక ఆదుకోవాలి అందుకే నీకు విన్నవిస్తూ ఇంత వివరంగా వ్రాశాడం

"విజయవాడా! మళ్ళీ ఎందుకీ పరిభ్రమణం- అంటూ నిరాశ నన్ను అవహీనుణ్ణిగా చేస్తుంది విజయం తివదేనని సర్వంగా నవ్వుతోంది

రక్షించు నారాయణరావు

ఆర్థిక సహాయంచేసి నా [illegible] తీర్చాలి నీవు

అభినందనలతో,

ఇట్ల,

వైరాగ్యం కోటేశ్వరరావు

ఎట్టాగు అట్టాగు
పట్టుకొత్తిన సీర
సోకుసేసువె కొరగ
అందాల బరిణి
కోరి ముద్దీయవే
రతనాల సిలక

జనతా బనియన్లు
జనతా నిట్టింగ్ కో
తిరుపూరు